# సింగిల్ పేజీ కథలు

## కానుక

'పెసూనమ్మ పుట్టినరోజుకి ఈ సుట్టు మంచి బగుమానం యివ్వాల! ఏటివ్వాల! ఏటిత్తే ఆరి ఓదాకు సరితూగుద్ది!' అనుకుంది మల్లి.

ప్రెసిడెంటు వెంకటాద్రి, సౌభాగ్యలక్ష్మిల ఏకైక సంతానం ప్రసూన. ఆమె ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ చదువుతోంది.

ప్రెసిడెంటు వెంకటాద్రికి పేద, ధనిక తారతమ్యం లేదు. కులమత విచక్షణ అంతకన్నా లేదు. అందరినీ ఎంతో అభిమానంతో చూస్తాడు. ఎవరికి ఎప్పుడు ఏ సహాయం అవసరమైనా తప్పక చేస్తాడు. అతడంటే చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ఎంతో గౌరవం వుంది.

తండ్రి మంచి గుణాలన్నీ ప్రసూనకు వచ్చేయి. అంతేకాదు ప్రసూన గొప్ప స్నేహశీలి! గ్రామంలో ఆమెకు స్నేహితురాండ్రు చాలామంది వున్నారు. ఆమె అందరి ఇళ్లకూ వెళ్తుంది. ఫ్రెండ్స్‌తో ముచ్చటించి వారి కష్టసుఖాలతో పాలుపంచుకుని చేతనైన సహాయం చేస్తుంది. మంచిసలహాలిస్తూ అందరి మన్ననలు పొందుతోంది.

ప్రతి సంవత్సరం కూతురు పుట్టిన రోజు పెద్ద పండుగలా జరిపిస్తున్నారు వెంకటాద్రి, సౌభాగ్యలక్ష్మి. ప్రసూన పట్నంలో తన క్లాస్‌మేట్స్, ఫ్రెండ్స్ గ్రామంలో తన ఈడు ఆడపిల్లలు, స్నేహితురాళ్లను స్వయంగా పిలిచి బర్త్‌డేనాడు అందరికీ మంచి విందు ఇస్తోంది యేటా.

ప్రసూన చిన్ననాటి స్నేహితురాలు మల్లి. ఇద్దరూ కలిసి ఆ గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్లో ఐదవతరగతి వరకూ చదువుకున్నారు. ప్రసూనకు ఫ్రెండ్స్ అందరికంటే మల్లి అంటే అభిమానం ఎక్కువ. వారిరువురి స్నేహానికి అంతస్తులు ఏనాడూ అడ్డురాలేదు. మల్లిని సొంత చెల్లెలులా చూస్తుంది ప్రసూన. అయితే మల్లి ఏనాడూ హద్దు మీరి ప్రవర్తించలేదు.

బర్త్‌డే పార్టీకి వచ్చే ఫ్రెండ్సంతా ఏవో కానుకలు తెచ్చి ప్రసూనకిచ్చి గ్రీటింగ్స్ చెప్పడం రివాజు. మల్లి ఏనాడూ స్నేహితురాలికి బర్త్‌డే కానుక ఇవ్వలేదు. ఇవ్వగల స్తోమత కూడా లేదామెకు. రోజా స్నేహితురాలికిచ్చే సన్నజాజి పూల చెండే ఆనాడూ ఇస్తోంది. ఆపూలు దొడ్లో పూసినవి.

అయితే గత మూడు నెలలుగా మల్లి కూడా కొద్దో గొప్పో డబ్బు సంపాదిస్తోంది. గ్రామంలో మహిళా ఉపాధి పథకం కింద డ్వాక్రాగ్రూప్ ఒకదానిని ఏర్పాటు చేసేరు. అందులో తయారైన వస్తువులు వెంట వెంటనే మార్కెట్ చేస్తున్నారు.

మల్లి కూడా మహిళా ఉపాధి కేంద్రంలో చేరి పని నేర్చుకుంటూ డబ్బు సంపాదిస్తోంది. అందుకని ఈయేడు స్నేహితురాలి పుట్టినరోజుకు ఏదైనా మంచి కానుక ఇవ్వాలనుకుంది. అయితే ఏమి



వ్వాలో, ఏ వస్తువు ఆమెకు ఉపయోగంగా వుంటుందో తెలియక తికమక పడుతోంది.

ఆ తరుణంలో మల్లికి డ్వాక్రా గ్రూపులో పనిచేస్తున్న శోభన టీచరు గుర్తుకొచ్చింది. ఆమెను కలిసి విషయం చెప్పింది. శోభన టీచరుకి మల్లి అంటే ప్రత్యేకమైన అభిమానం వుంది. మల్లి చురుకైన పిల్ల, ఏవిషయమైనా ఒకమారు చెప్తే చాలు గ్రహిస్తుందని అందరితోనూ అంటుంది శోభన. పైగా ఆమెకు మల్లి ఆర్థికపరిస్థితి తెలుసు.

''చూడు మల్లీ! కొన్ని వస్తువులు అందరూ తెచ్చి కానుకగా యిస్తారు. అదేం గొప్ప విషయం కాదు! అయితే ఏ వస్తువైనా నువ్వు నీ చేతులతో తయారుచేసింది కానుకగా యిస్తే ఇచ్చినందుకు నీకు, తీసుకున్నందుకు ఆమెకు ఎంతో తృప్తిగా వుంటుంది. పైగా కొన్నవస్తువుకంటే తయారు చేసుకున్న వస్తువు చవకగా వస్తుంది!

నీ స్నేహితురాలు కాలేజీలో చదువుతోంది అన్నావు కదూ! ఆమెరోజా కాలేజీకి బుక్సు అవీ తీసుకొని వెళ్లేందుకు ఉపయోగపడే షోల్డరు బేగు ఫర్ క్లాత్‌తో తయారుచేసి యిస్తే ఎంతో బాగుంటుంది. చూసేందుకు ఎంతో అందంగా వుంటుంది! పైగా అది ఆమెకు రోజా ఉపయోగపడుతుంది. బేగు మనం బజారులో కొంటే, మూడు, నాలుగు వందలు ఖరీదు చేస్తుంది. అదే మనం తయారుచేసుకుంటే మనకు సుమారు అరవై రూపాయలలో వస్తుంది. షోల్డరు బేగుకి ఫర్ క్లాత్ ముక్కలు రేపు నేను పట్నం నుండి వస్తున్నప్పుడు తెస్తాను. వాటితో బేగు తయారుచెయ్యడం నీకు నేర్పుతాను'' అంది శోభన టీచరు.

టీచరు సలహాకు ఎంతో ఆనందించింది మల్లి. ఆవిడకు తన వద్దనున్న నలభైరూపాయలు ఇచ్చింది. మిగిలిన సొమ్ము వచ్చేనెలలో ఇస్తానని చెప్పింది.

మర్నాడు శోభన టీచరు ఫర్ క్లాత్ ముక్కలు, లైనింగ్‌క్లాత్, జిప్పులు, బటన్స్ వగైరా సామాన్లు తెచ్చింది. వాటితో ఫర్‌క్లాత్ షోల్డరు బేగు మల్లితో తయారుచేయించింది.

మల్టీకలర్స్‌లో షోల్డరు బేగు చూడ్డానికి ఎంతో అందంగా వుంది. మల్లి ఆనందానికి అంతులేదు. టీచరుకి కృతజ్ఞతలు చెప్పింది.

శోభన టీచరు బేగుని గిఫ్ట్ పేపర్లో నైస్‌గా పేక్ చేసి మల్లెకిచ్చింది.

ప్రసూన బర్త్‌డేనాడు మల్లి తనకున్న వాటిలో మంచిబట్టలు తీసి వేసుకుని తయారైంది. గిఫ్ట్‌పేకెట్ తీసుకొని ప్రసూన ఇంటికి బయల్దేరి వెళ్లింది. అందరి వలే స్నేహితురాలికి తనూ ఈయేడు మంచి కానుక ఇవ్వబోతున్నందుకు మల్లికి ఎంతో సంతోషంగా వుంది.

ఆసరికి పట్నం నుండి ప్రసూన ఫ్రెండ్స్, క్లాస్‌మేట్స్, గ్రామంలోని స్నేహితురాళ్లు అందరూ వచ్చేసారు. అందరికంటే ఆలస్యంగా వచ్చింది మల్లే.

మల్లి స్నేహితురాలిని గ్రీట్ చేసి పేకెట్ అందించింది.

''ఏమిటే ఇంత లేటుగానా రావటం!'' అని ప్రసూన తన ఫ్రెండ్స్ అందరికీ మల్లిని పరిచయం చేసింది.

వచ్చిన కానుకలను సౌభాగ్యలక్ష్మి జాగ్రత్తగా విప్పి వాటిని కూతురుగదిలో పెడుతుంది ప్రతియేడు. ఈమారు కూడా ఆవిడ అదే చేసింది.

మర్నాడుదయం ప్రసూన కాలేజీకి బయల్దేరుతూ గదిలో ఎదురుగా ఉన్న ఫర్‌క్లాత్ షోల్డరు బేగు

తీసి అందులో బుక్సు పెట్టుకొని బ టకు వచ్చింది.

ఆరోజు తండ్రికి బదులు అప్పలసు రిక్షా తీసుకొని వచ్చాడు. అప్పుడప్పుడు దా య్యకు బదులు అతని కొడుకు రిక్షా తేవడం పరి నే.

''సెవులపిల్లి ఎంట్రికల్లా అవుపడ ందేట మ్మాయి గోరూ తవరి సంచీ?'' అన్నాడ అప్పల సూరి ప్రసూన షోల్డరు బేగు చూసి ఎం ఆశ్చ ర్యంగా.

''దీన్ని ఫర్‌క్లాత్ అంటారు! దీంతో కు పిల్ల, పిల్లి, కోతి వంటి బొమ్మలు చేస్తారు'' అంది ప్రసూన రిక్షాలో కూర్చుంటూ.

''కానండి సంచి సూపరుగుందండి! శానా బాగుంది!''

''అవునా! నీకు అంతగా నచ్చిందా! అయితే యింద తీసుకో!'' అని సంచిలో పుస్తకాలు బయటకు తీసి సంచి అప్పలసూరి కందించింది ప్రసూన.

వాడు సంచీ తీసుకునేందుకు జంకేడు.

''ఫర్వాలేదు నేను నీకు దీన్ని కానుకగా యిస్తున్నా తీసుకో!'' అని బలవంతంగా యిచ్చింది.

అప్పలసూరి ఆనందానికి అంతేలేదు. దానిని తన మరదలు మల్లికి కానుకగా యిస్తే 'ఎర్రిబాగుల్ది ఎంత సంబరపడిపోతాదో?' అనుకున్నాడు.

ఆ సాయంత్రం అప్పలసూరి పరుగుపరుగున మల్లివద్దకు వెళ్లి- ''మల్లీ నీకోసం ఏటి దెచ్చినానో సూడు!'' అంటూ సంచీ మల్లికివ్వబోయేడు.

బావ చేతిలో సంచీ చూసి మల్లి 'కెవ్వ్''మంది.

**-రావి.ఎన్.అవధాని (విజయనగరం)**

# రైలు ప్రయాణం

**నాకు రైలంటే ఇష్టం. రైలు యాణం అంటే చచ్చేంత ఇష్టం. ఈ మాటలు ఏ చిన్నపిల్ల డో అనడం ఆశ్చర్యం కాదు. కానీ నాలాంటి అరవయ్యేళ్ల ము లాడు అంటే ఆశ్చర్యంగానే ఉంటుంది.**

నాకెందుకో చిన్నప్పటినుంచీ రైలంటే ఇష్టం. అప్పట్లో ఇంటిపక్కనే రైలు పట్టాలుండేవి. రైలు కూత వినిపించగా అన్నం తింటున్నా సరే బయటకు పరుగెత్తుకెళ్లి రైల్లో వాళ్లకి చేతులూపేవాడిని, వాళ్ల అదృష్టానికి అసూయపడుతూ. వేసవిసెలవుల్లో అందరూ అమ్మమ్మల ఇళ్ళకి రైలు మీద వెళ్లి వారి అనుభూతులు కళ్లింత చేసుకుని చెబుతుంటే నా మనసులోని కోరికకి ఆజ్యం పోసినట్టనిపించింది. మా అమ్మా, నాన్నలు కులాంతర వివాహం చేసుకున్నారు. అందువల్ల మా ఇంటికి బంధువుల రాకపోకలేం వుండేవి కావు. అలాగే మేమూ వాళ్ళెవరిళ్లకి వెళ్ళే వాళ్లం కాదు.



నేను పెద్దయి ఉద్యోగంలో చేరాక అయినా నా కోరిక తీరుతుందనుకున్నాను. కానీ ప్రైవేట్ ఉద్యోగం కావడంతో ఎల్.టి.సి తప్పనిసరిగా ఉపయోగించాల్సిన అవసరమేం ఉండేది దు. ఆ డబ్బు సంవత్సరానికోసారి ఇచ్చేసేవాళ్ళు. ఉద్యోగరీత్యా నాకు టూ కూడా ఏం వుండేవికావు.

ఉన్న ఇద్దరు కూతుళ్లకి ఊళ్ళో సం ంధాలే వచ్చాయి. కనీసం నా ఇద్దరు కొడుకులు మరో ఊళ్ళో వున్నా రైల్లో వెళ్లి చూసొస్తుండేవాడిని కానీ వాళ్లు విమాన ప్రయాణమంత దూరంలో టున్నారు. పోనీ నేనైనా అలా తిరుపతో, శ్రీశైలమో రైలు మీద వెళదామ కుంటే. భార్య లేకుండా ఒంటరిగా ప్రయాణం చేస్తే ఏం బావుంటుంది. తుళ్లనీ, అల్లుళ్లనీ రమ్మంటే ఒక్కొక్కళ్ళు ఒక్కో కారణం చెప్పి వాయిద వేస్తున్నారు. అలా రైలు ప్రయాణం నాకో తీరని కోరికయిపోయింది.

**అందుకే** కనీసం మనసుకి కాస్త ఉ టుగా ఉంటుందని రోజూ ప్లాట్‌ఫాం **టికెట్ తీసుకుని** కాసేపు రైళ్లని చ డడమనే వ్యాపకం పెట్టుకున్నాను. **కొంతలో కొంత తృప్తి.**

**అప్పుడే** రైలొచ్చింది. ప్లాట్‌ఫాం అం హడావిడి పుంజుకుంది. గడబిడగా మాటలు... గజిబిజిగా మనుషుల కదలికలు... అమ్మకందార్ల అరుపులతో తెగ కోలాహలంగా ఉంది.

కొద్దిసేపయ్యాక అందులోంచి అందరూ దిగిపోయారు. రైలంతా ఖాళీ అయిపోయింది. నామనసులో ఏదో వెలితి. పాపం ఇందాకటిదాకా అందర్నీ తన కడుపులో దాచుకుంది. వాళ్ల కేరింతలు చూసి సంతోషంగా కూతేసుకుంటూ ఇక్కడికొచ్చింది. పాపం అందరూ దాన్నొదిలి వెళ్లిపోతున్నారు. ఇంతమందిలో కనీసం ఒక్కరన్నా దాని గురించి ఆలోచిస్తారా? నాకెందుకో దానిదీ నాదీ ఒకటే జీవితం అనిపించింది. మొన్న మొన్నటి దాకా ఎన్నెన్నో బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నాను. ఇప్పుడు ఎవరూ లేని ఏకాకిగా మిగిలిపోయాను. పదేళ్లక్రితమే నా భార్య పైలోకాలకి వెళ్లిపోయింది. పిల్లలు రెక్కలొచ్చిన పక్షులై తలోదిక్కుకి వెళ్లిపోయారు. ఎవరి బంధాలు వాళ్లవి. నేనెవ్వరికీ గుర్తు రానా? నా కళ్లలో అప్రయత్నంగా నీళ్ళు నిండాయి.

అంతలో ''నాన్నగారూ, మేము వస్తున్నామని మీకెలా తెలుసు? స్టేషన్ కొచ్చారు?'' అని వినిపించి పక్కకి చూశాను. నా ఇద్దరు కొడుకులు వాళ్ల పెళ్లాం పిల్లలతో నవ్వుతూ నుంచున్నారు. అప్పటిదాకా డల్‌గా ఉన్న నా మనసులో మళ్లీ సంతోషం.

''నీ మనవళ్లకి నిన్ను చూడాలని ఒకటే కోరిక. పైగా మన రైళ్లంటే చాలా ఇష్టం. అదేంట్రా అంటే, రైల్లో వెళుతుంటే చిన్న చిన్న స్టేషన్లు రావడం. రైల్లో అమ్ముకునేవాళ్ళు, పాటలు పాడుతూ అడుక్కునేవాళ్ళు, రైల్లోని హడావిడి... అంతా వీళ్లకి ఇష్టంట. ప్రాణం తీసేస్తున్నారు. అందుకే ఈసారి లాంగ్‌లీవ్ తీసుకుని వీళ్లని మీతో కలిసి మన స్టేట్‌లోని టూరిస్ట్ స్పాట్స్ అన్నీ తిప్పాలనుకుంటున్నాం. రిజర్వేషన్ చేయించేశాము. రేపటినుంచే మన ప్రయాణం'' అన్నాడు మా పెద్దబ్బాయి.

నా ఆనందం అంతా ఇంతా కాదు. పిల్లల్తో రైలు ప్రయాణం ఓ చక్కటి అనుభూతి. నా కోరిక ఇన్నాళ్లకి తీరబోతోంది. నా మనవళ్లకి నా కోరికే కలగడం యాదృచ్ఛికమే అయినా, నా కోరిక తీరడానికి అదెంతో ఉపకరిస్తోంది. ఆనందబాష్పాలతో వాళ్లని దగ్గరికి తీసుకున్నాను.

నాకెందుకో ఇందాకట్నించి నిరుత్సాహంగా ఉన్న రైలు నవ్వుతున్నట్టనిపిస్తోంది. ఎందుకంటే మాతో రేపటి ప్రయాణానికి సిద్ధమవుతోందిగా.

**-ప్రతాప వెంకటసుబ్బారాయుడు (సికింద్రాబాద్)**